గ్రూప్-I సర్వీసుల నోటిఫికేషన్‌ను 81 పోస్టులతో, గ్రూప్-2 నోటిఫికేషన్‌ను 897 పోస్టులతో ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఫిబ్రవరి 25, 2024న గ్రూప్-2 ప్రిలిమినరీ, మార్చి 17, 2024న గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించబోతున్నారు.

అసలు నోటిఫికేషన్లు వస్తాయా.. రావా? అనే సందిగ్ధతలో అభ్యర్థులు ఉన్న సమయంలో హఠాత్తుగా వీటిని ప్రకటించారు. కేవలం 76 రోజుల్లో గ్రూప్-2 పరీక్ష, 97 రోజుల్లో గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షను ఎదుర్కోవాల్సివస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ పరీక్షల్లో విజయానికి ఉపకరించే మెలకువలు.. ఇవిగో!

ఏపీపీఎస్సీ తాజా ప్రకటనలు

గ్రూప్స్‌లో ఏది.. ఎలా?

గ్రూప్-1, 2లలో ఏదో ఒక పరీక్ష రాసే అభ్యర్థులు సరైన ప్రణాళికతో వెళితే ఈ తక్కువ సమయాన్ని ఉపయోగించుకుని విజయాన్ని సాధించవచ్చు. కానీ రెండు పరీక్షలూ ఎదుర్కోవాలన్న అభ్యర్థులు మాత్రం విపరీతమైన ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గ్రూప్-1, 2 ప్రిలిమినరీ పరీక్షలను ఎదుర్కొనేందుకు వివిధ రకాల సంభావ్యతలను పరిశీలిద్దాం.

గ్రూప్-2

● పోస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున పోటీ కూడా తీవ్రంగా ఉంటుంది. లక్షల్లో రాసేవారి నుంచి పోటీని ఎదుర్కొని మెయిన్స్‌కు అర్హత పొందటానికి ఐదు విభాగాలపై గట్టి పట్టునే సాధించాలి. 'ప్రిలిమినరీ పరీక్షే కదా.. ఎలాగైనా క్వాలిఫై అవుతా'మనే ధీమా ఎంత మాత్రం పనికి రాదు. అలాగే 'కొన్ని విభాగాలు చదివి ప్రిలిమినరీ గట్టెక్కవచ్చు' అనే ఆలోచన కూడా మంచిది కాదు. అందువల్ల అన్ని విభాగాలకూ సమ ప్రాధాన్యమిచ్చి ప్రిపేర్ అయ్యే వ్యూహమే మెరుగు.

● అన్ని విభాగాలకూ సమప్రాధాన్యం ఇస్తూనే, స్కోరింగ్ విభాగాలపై అధిక దృష్టి పెట్టడం సురక్షితమైన సన్నద్ధత. కొద్దిపాటి శ్రమతో సొసైటీ, కరెంట్ అఫైర్స్‌లో గరిష్ఠ స్కోర్లు సాధించవచ్చు. గణిత నేపథ్యం ఉన్న అభ్యర్థులు రీజనింగ్, ఇతర మానసిక సామర్థ్యాల్లో ఎక్కువ స్కోరు సాధిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా గణిత నేపథ్యం లేనివారు కనీసం సగటు స్కోరైనా సాధించేందుకు సమయాన్ని కేటాయించుకుని ఎక్కువ సాధన చేయాలి. భారతదేశ చరిత్ర, భౌగోళిక అంశాల్లో ముఖ్యమైన కొన్ని టాపిక్స్‌ని ఎంచుకుని ముందస్తుగా కవర్ చేస్తే మంచి మార్కులు సాధించే అవకాశం పెరుగుతుంది.

● భారతదేశ చరిత్ర, భౌగోళిక అంశాలు, సామాజిక వ్యవస్థలో బేసిక్స్‌పై ప్రశ్నలు ఎక్కువ రావొచ్చు. ఇలాంటి ప్రశ్నలు ఎదుర్కొనేందుకు పాఠశాల స్థాయి పుస్తకాలు బాగా ఉపయోగపడతాయి. సమాజం అనే విభాగానికి సంబంధించి తెలుగు అకాడమీ పుస్తకాన్ని వినియోగించుకుంటే మంచిది.

● కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి 2023 ఫిబ్రవరి నుంచి కాలాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. గత ప్రశ్నపత్రాల ధోరణిని బట్టి ఏపీపీఎస్సీ ఒక సంవత్సర కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. అయితే పరీక్ష తేదీకి ఆరు నెలల ముందు కాలంపై ఎక్కువ ప్రశ్నలు రావొచ్చు.

● ఫ్రెషర్ అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్ష సిలబస్‌పై పూర్తి పట్టు దొరకకపోతే మెయిన్స్‌కు తయారవటం సమంజసం కాదు. ప్రిలిమినరీ పాస్ అయితేనే కదా మెయిన్స్ రాసేది! అయితే మెయిన్స్ లోని ఇండియన్, ఏపీ ఎకానమీలపై అప్పటికప్పుడు చదివితే అనుకున్న రీతిలో ఫలితం ఉండకపోవచ్చు. ఆర్థిక అంశాలపై పట్టు సాధించేందుకు ఒకటి రెండు గంటల సమయాన్ని ప్రతిరోజూ ఇప్పటినుంచే కేటాయిస్తే ప్రిలిమ్స్ తర్వాత మెయిన్స్‌లో రాణించవచ్చు.

● దీర్ఘకాలంగా గ్రూప్-2 కోసం సిద్ధమవుతున్నవారు ప్రిలిమినరీ పరీక్ష సిలబస్‌తో పాటు మెయిన్స్ సిలబస్‌ను కూడా ఇప్పటినుంచే చదువుకోవడం మంచిది.

● చదివిన అంశాలపై ఎంతవరకు సాధన ఉందో అర్థం చేసుకునేందుకు చాప్టర్ల వారీగా, విభాగాల వారీగా పరీక్షలు రాయడం అవసరం. సమయం తక్కువగా ఉందని పుస్తకాలను చదువుతూ పోయి సాధన స్థాయిని అంచనా వేయకపోతే లోపాలను కనిపెట్టలేరు. ఫలితంగా ఆశించిన ఫలితం రాకపోవచ్చు. సమయం తక్కువగానే ఉన్నా ప్రిపరేషన్‌లో అంతర్భాగంగానే పరీక్షలు ప్రాక్టీస్ చేయడం తప్పనిసరి.

గ్రూప్-I

● పోస్టుల సంఖ్య స్వల్పంగా ఉన్నందున ప్రిలిమినరీ స్థాయిలో గట్టి పోటీని ఎదుర్కోవాలి. ఈ విషయం దృష్టిలో పెట్టుకుని బలాలూ బలహీనతలూ అంచనా వేసుకుని సమయ నిర్వహణను మెరుగుపరుచుకోవాలి. రోస్టర్ల వారీ పోస్టుల సంఖ్యను గమనిస్తే పోటీ తీవ్రత స్పష్టమవుతుంది. తద్వారా అభ్యర్థులు ఎవరికి వారు ఆ పోటీని ఎదుర్కొని మెయిన్స్‌లో ప్రవేశించేందుకు కార్యాచరణ అనుసరించాలి.

● ప్రిలిమినరీ పరీక్షలో రెండు పేపర్లు ఉన్నాయి. సిలబస్ కూడా విస్తృతమే. అయినప్పటికీ రెండు పేపర్లలోని సిలబస్ విభాగాలను స్కోరింగ్- నాన్ స్కోరింగ్‌గా విభజించుకొని ముందస్తుగా స్కోరింగ్ విభాగాలపై పట్టు సాధించాలి. గత అనుభవాలను బట్టి పేపర్ 1లోని పాలిటీ, ప్రాచీన భారతదేశ చరిత్ర, ఆధునిక చరిత్ర, ఆంధ్రప్రదేశ్ చరిత్ర, భారతదేశ- ఆంధ్రప్రదేశ్ భౌగోళిక అంశాలు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలను స్కోరింగ్ అంశాలుగా గుర్తించి ప్రణాళిక తయారు చేసుకోవాలి.

● పేపర్ 2లో కరెంట్ అఫైర్స్‌పై త్వరగా పట్టు సాధించవచ్చు. సంవత్సర కాలాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇప్పటినుంచే పట్టు బిగించాలి.

● పేపర్ 2లో మానసిక సామర్థ్యాలు, పరిపాలన, మనోవైజ్ఞానిక అంశాలకు అధిక వెయిటేజి ఉంది. మనోవైజ్ఞానిక సంబంధ అంశాలు చూడగానే క్లిష్టంగా కనిపిస్తాయి కానీ ప్రాక్టికల్‌గా వాటిని అర్థం చేసుకుంటే సులభంగా ప్రశ్నల్ని ఎదుర్కోవచ్చు. అందువల్ల సంబంధిత మెలకువలపై దృష్టి సారించాలి. అదే సందర్భంలో సరైన ప్రాక్టీస్ చేస్తే మంచి స్కోర్లు సాధించవచ్చు. ఈ విషయం దృష్టిలో పెట్టుకుని రోజూ కనీసం రెండు గంటల సమయాన్ని వెచ్చిస్తే తేలిగ్గా స్కోరు పెంచుకోవచ్చు.

● పేపర్ 2లోని శాస్త్ర సాంకేతిక అంశాల విషయంలో ప్రధానంగా కరెంట్ అఫైర్స్ ఆధారిత పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఉండొచ్చు. అదే సందర్భంలో ఆయా విషయాలను అర్థం చేసుకోవడమూ సులభమే. కాబట్టి ముందస్తుగా పట్టు సాధించాల్సిన అంశాల్లో దీన్ని కూడా చేర్చుకోవాలి.

● పైన చెప్పిన అంశాలపై పట్టు సాధించాక మిగతా విభాగాల్లోని వివిధ అంశాలపై కూడా అవగాహన పెంచుకోవచ్చు. ఆబ్జెక్టివ్ పరీక్ష కాబట్టి ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ప్రాథమిక అవగాహన ద్వారా కూడా మార్కులు సాధించవచ్చు కాబట్టి ఈ వ్యూహాన్ని అనుసరించాలి.

● పేపర్ వారీగా అర్హత ప్రమాణాలు నిర్ణయించరు. రెండు పేపర్లలో వచ్చే మొత్తం మార్కుల ఆధారంగా మెయిన్స్‌కి ఎంపిక చేస్తారు. అందువల్ల మీ సామర్థ్యాలూ, పరిజ్ఞానాన్ని బట్టి గరిష్ఠ మార్కులు స్కోరు చేయగలిగే విభాగాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం మంచిది.

● సీనియర్ అభ్యర్థులూ, గత గ్రూప్-1 పరీక్షలు రాసినవారూ ప్రిలిమినరీ సన్నద్ధతకు అవసరాన్ని బట్టి సమయానికి కేటాయించుకోవాలి. ఇప్పటినుంచే మెయిన్స్‌పై దృష్టి పెట్టి సిద్ధమవుతూ నమూనా పరీక్షలు వీలైనన్ని రాయాలి. ఇలా మంచి స్కోరు పెంచుకోవచ్చు.

● మొదటిసారి రాస్తున్న అభ్యర్థులు కూడా ప్రిలిమ్స్ పరీక్షకు సమయం కేటాయిస్తూనే మెయిన్స్‌లోని ఒకటి రెండు పేపర్లపై కూడా దృష్టి పెడితే తర్వాత మెయిన్స్‌లో రాణించే అవకాశం ఎక్కువ. మెయిన్స్‌లో గరిష్ఠ మార్కులు పొందేందుకు అవగాహన కీలకం. దీర్ఘకాలిక ప్రిపరేషన్ ద్వారానే అది మెరుగవుతుంది.

గ్రూప్-I, 2

● గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసేవారికి గ్రూప్-2 ప్రిలిమ్స్ సులభమని చెప్పవచ్చు. సొసైటీ అనే విభాగం తప్ప మిగతావన్నీ గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఉన్నందున ఇబ్బంది ఏమీ ఉండదు. ప్రతిరోజూ అరగంట సమయాన్ని సొసైటీలోని సిలబస్ అంశాలకు కేటాయిస్తే సరిపోతుంది. అదే సందర్భంలో గ్రూప్-2 ప్రిలిమ్స్‌కు మాత్రమే ప్రిపేరైన అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను ఎదుర్కోవటం కష్టమైన విషయమే.

● గ్రూప్-2 అభ్యర్థులు 'రాత' నైపుణ్యాలు, 'డిస్క్రిప్టివ్' సామర్థ్యాలూ అంచనా వేసుకుని గ్రూపు-1లో నిజంగా రాణించగలమా లేదా అని నిర్ణయించుకోవాలి. ఆపై మాత్రమే గ్రూపు-1పై ఆలోచన పెంచుకోవడం సరైన నిర్ణయం. లేకపోతే రెండింటికీ చెడినట్టు అవుతారు.

– కొడాలి భవానీ శంకర్

నోటిఫికేషన్స్

వాక్‌ఇన్స్

కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

న్యూదిల్లీ ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్- ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
● **కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్/ జూనియర్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్:** 128 పోస్టులు
స్టేషన్స్: కొచ్చిన్, కాలికట్, కన్నూర్.
అర్హతలు: 10+2, డిప్లొమా, డిగ్రీ. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఇంగ్లిష్/ హిందీ భాషా జ్ఞానం ఉండాలి.
జీతం: కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌కు రూ.23,640, జూనియర్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌కు రూ.20,130.
వయసు: 28 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
ఇంటర్వ్యూ తేదీలు: 18, 20, 22-12-2023.
ప్రదేశం: శ్రీ జగన్నాథ్ అడిటోరియం, వెంగూర్ దుర్గాదేవి గుడి దగ్గర, అంగమలై, ఎర్నాకుళం, కేరళ.
వెబ్‌సైట్: https://www.aiasl.in/

ఏఏఐ కార్గో లాజిస్టిక్స్‌లో మేనేజర్‌లు

న్యూదిల్లీలోని ఏఏఐ కార్గో లాజిస్టిక్స్ అండ్ అలైడ్ సర్వీసెస్ కంపెనీ లిమిటెడ్... దేశవ్యాప్తంగా ఏఏఐసీఎల్ఏఎస్ కేంద్రాల్లో మూడేళ్ల కాలవ్యవధికి ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. మేనేజర్(ఫైనాన్స్): 04
2. ఆఫీస్ అసిస్టెంట్: 04
3. మేనేజర్ (ఏవీఎస్ఈసీ ట్రైనింగ్ అండ్ ఆడిట్)/ సీనియర్ గ్రేడ్ అండ్ మేనేజర్ జూనియర్ గ్రేడ్ (ఏవీఎస్ఈసీ ట్రైనింగ్ అండ్ ఆడిట్): 08
4. సీనియర్ అసిస్టెంట్ (హెచ్ఆర్): 04
మొత్తం ఖాళీలు: 20
అర్హత: డిగ్రీ, సీఏ/ సీఎంఏ/ ఎంబీఏతో పాటు పని అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు: 12, 14, 15, 19-12-2023.
వెబ్‌సైట్: https://www.aaiclas.aero/career

ఉద్యోగాలు

ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ చిత్తూరులో ..

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శ్రీసిటీ (ఐఐఐటీఎస్)- ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. అసిస్టెంట్ ప్రొఫెసర్: 08
2. అసోసియేట్ ప్రొఫెసర్: 06
3. ప్రొఫెసర్: 04
మొత్తం ఖాళీలు: 18.
విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్.
అర్హత: సంబంధిత విభాగంలో పీజీ, పీహెచ్‌డీ, ఎంఫిల్‌తోపాటు పని అనుభవం ఉండాలి.
ఎంపిక: విద్యార్హతలు, పని అనుభవం, సెమినార్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 11-12-2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05-01-2024.
వెబ్‌సైట్: https://www.iiits.ac.in/careersiiits/faculty/

సెక్యూరిటీ పేపర్ మిల్‌లో మెడికల్ ఆఫీసర్లు

మధ్యప్రదేశ్ రాష్ట్రం నర్మదపురంలోని సెక్యూరిటీ పేపర్ మిల్- ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. మెడికల్ ఆఫీసర్ (ఎంబీబీఎస్): 2
2. కన్సల్టెంట్ (ఆయుర్వేదిక్): 1
3. కన్సల్టెంట్ (హోమియో): 1
4. మెడికల్ ఆఫీసర్(ఆర్థోపెడిక్/ గైనకాలజిస్ట్/ పీడియాట్రీషియన్): 1
మొత్తం పోస్టులు: 05
అర్హత: ఎంబీబీఎస్/ ఎండీ/ ఎంఎస్/ బీఏఎంఎస్‌తో పాటు పని అనుభవం తప్పనిసరి.
వయసు: 63 ఏళ్ల మించకూడదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను చీఫ్ జనరల్ మేనేజర్, సెక్యూరిటీ పేపర్ మిల్, నర్మదపురం (మధ్యప్రదేశ్) చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 06-01-2024
వెబ్‌సైట్: https://spmnarmadapuram.spmcil.com/en/

ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫైనాన్షియల్ అనలిస్ట్

సంస్థ: జీన్ లిథోస్ అండ్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.9,000
దరఖాస్తు గడువు: 20, డిసెంబరు
అర్హతలు: ఫైనాన్షియల్ ఎనాలిసిస్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/4c64e8

లీడ్ జనరేషన్

సంస్థ: హెక్స్ వైర్‌లెస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
☛ internshala.com/i/abd8c8

అంగద్ ట్రేడింగ్ కంపెనీ

1. **మీడియా అండ్ పీఆర్**
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: మీడియా అండ్ పీఆర్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/d6f719

2. **బిజినెస్ డెవలప్‌మెంట్**
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్) నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/04438e

శ్రీజెనెసిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్

1. **సోషల్ మీడియా మార్కెటింగ్**
స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/b4d795

2. **డిజిటల్ మీడియా మార్కెటింగ్**
స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/5568a7

మెడికల్ కోడింగ్ నేర్చుకోవాలని..

ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తిచేశాను. ఇప్పుడు మెడికల్ కోడింగ్ నేర్చుకుందామని అనుకుంటున్నాను. ఈ రెండు కోర్సులతో ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి?
- హరిచందన

■ సాధారణంగా మెడికల్ కోడింగ్ రంగంలో ప్రవేశించాలంటే, డిగ్రీలో లైఫ్ సైన్సెస్/ హెల్త్‌కేర్ సబ్జెక్టులు చదివి ఉండి, వివిధ వ్యాధులూ, వాటి చికిత్సల గురించీ, మానవ శరీరపు పనితీరు గురించీ ప్రాథమిక అవగాహన ఉండాలి. మీరు డిగ్రీలో చదివిన లైఫ్ సైన్సెస్ సబ్జెక్టుతోపాటు మెడికల్ కోడింగ్ శిక్షణతో మెడికల్ కోడింగ్ రంగంలో ప్రవేశించడానికి అర్హత లభిస్తుంది. కొన్ని సందర్భాల్లో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ అదనపు అర్హత అవుతుంది. మరికొన్ని సందర్భాల్లో ఈ అదనపు విద్యార్హత ఉద్యోగం పొందడంలో ప్రతిబంధకం కూడా అవొచ్చు.

మెడికల్ కోడింగ్ కోర్సులో వైద్య రికార్డులను జాగ్రత్తగా చదివి సరైన కోడ్స్ ఇవ్వడం, వివిధ వ్యాధుల చికిత్సా విధానాలు, మానవ శరీరం పనితీరు, డేటాను సరిగా విశ్లేషించి కావాల్సిన సమాచారాన్ని అందించడం ఉంటాయి. ఫండమెంటల్స్ ఆఫ్ మెడికల్ టెర్మినాలజీ, అనాటమీ స్ట్రక్చర్, కాంప్రహెన్సివ్ మెడికల్ టెర్మినాలజీ, మెడికల్ ఎథిక్స్, కోడింగ్ మాన్యువల్స్‌పై పూర్తి అవగాహన కల్పిస్తారు. ఈ శిక్షణ పూర్తయ్యాక మెడికల్ కోడర్‌గా, మెడికల్ రికార్డ్స్ టెక్నీషియన్‌గా, మెడికల్ రికార్డ్స్ కోఆర్డినేటర్‌గా, కోడింగ్ స్పెషలిస్ట్‌గా, కోడింగ్ ఎడ్యుకేటర్‌గా, కోడింగ్ ఆడిటర్‌గా ఉద్యోగావకాశాలు ఉంటాయి. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చదివినవారికి డ్రగ్ అండ్ ఫార్మాస్యూటికల్ రిసెర్చ్ సంస్థలు, బయోటెక్ కంపెనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు, బయో ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు, వ్యవసాయ రంగం, క్లినికల్ రీసెర్చ్ సంస్థలు, ఎన్విరాన్మెంటల్ కంట్రోల్ సంస్థలు, బోధన - పరిశోధనా రంగాల్లో ఉద్యోగాలుంటాయి. మీరు ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, మెడికల్ కోడింగ్‌లను రెండింటినీ కలిపి కానీ, విడివిడిగా ఉపయోగించుకొని కానీ ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఐటీఐతో మంచి అవకాశం!

ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ), హైదరాబాద్ 54 టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అభ్యర్థులను రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్‌ల ద్వారా ఎంపిక చేస్తారు. ఐటీఐ అర్హతతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనుకునేవాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఎన్ఆర్ఎస్సీలో టెక్నీషియన్‌లు

టెక్నీషియన్-బి (ఎలక్ట్రానిక్ మెకానిక్)- 33, ఎలక్ట్రికల్- 08, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్-09, ఫొటోగ్రఫీ-02, డెస్క్‌టాప్ పబ్లిషింగ్ ఆపరేటర్-02 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 54 పోస్టుల్లో.. అన్‌రిజర్వుడ్‌కు 27, ఓబీసీలకు 14, ఎస్సీలకు 06, ఎస్టీలకు 02, ఈడబ్ల్యూఎస్‌లకు 05 కేటాయించారు.

అభ్యర్థులు ఎస్ఎస్సీ, సంబంధిత విభాగంలో ఐటీఐ పాసై ఉండాలి. వయసు 31.12.2023 నాటికి 18-35 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్ల సడలింపు ఉంటుంది. ఎక్స్-సర్వీస్‌మెన్, పీడబ్ల్యూబీడీఎస్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ఠ వయసులో మినహాయింపు ఉంటుంది.

దరఖాస్తు రుసుము రూ.500 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. రాత పరీక్షకు హాజరైన ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ, మహిళలు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.400 తిరిగి చెల్లిస్తారు. దరఖాస్తు రుసుము కింద రూ.100 మినహాయిస్తారు.

ఏ పరీక్షలో ఏముంటాయి?

టెక్నీషియన్-బి పోస్టులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
● రాత పరీక్షలో 80 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నకు 1 మార్కు చొప్పున కేటాయించారు. ప్రతి తప్పు సమాధానానికీ 0.33 మార్కు తగ్గిస్తారు.
● స్కిల్ టెస్ట్ 100 మార్కులకు ఉంటుంది. ఇది అర్హత పరీక్ష మాత్రమే. రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

● జనరల్ అభ్యర్థులు.. రాత పరీక్షలో 32 మార్కులు, స్కిల్ టెస్ట్‌లో 50 మార్కులు, ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థులు.. రాత పరీక్షలో 24, స్కిల్ టెస్ట్‌లో 40 మార్కులు సాధించాలి.
● రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా.. 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను హైదరాబాద్‌లో జరిగే స్కిల్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు.

పరీక్ష కేంద్రాలు: కంప్యూటర్ ఆధారిత పరీక్షను ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి; తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్‌లలో నిర్వహిస్తారు.

ఎంపికైన అభ్యర్థులను ఎన్ఆర్ఎస్సీ - ఎర్త్‌స్టేషన్ (షాద్‌నగర్/ బాలానగర్), నాగ్‌పుర్, న్యూదిల్లీ, కోల్‌కతా, జోధ్‌పుర్, బెంగళూరు ల్లోని రీజినల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్లలో నియమిస్తారు.

గమనించాల్సినవి

● 31.12.2023 నాటికి సంబంధిత విద్యార్థులు ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారు దరఖాస్తుకు అనర్హులు.
● స్కిల్ టెస్ట్ సమాచారాన్ని అభ్యర్థి ఈమెయిల్ ఐడీకి తెలియజేస్తారు. వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతారు.
● స్కిల్ టెస్ట్ సమయంలో ఒరిజినల్ డాక్యుమెంట్లను పరిశీలిస్తారు.
● హైదరాబాద్‌లో జరిగే స్కిల్ టెస్ట్‌కు హాజరయ్యే ఇతర ప్రాంతాల అభ్యర్థులకు రైల్/బస్ ఛార్జీలను చెల్లిస్తారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ చెల్లించరు.
దరఖాస్తుకు చివరి తేదీ: 31.12.2023
వెబ్‌సైట్: www.nrsc.gov.in

అందమైన ఇంటిని.. మరింత సుందరంగా తీర్చిదిద్దడంలో తీరైన ఫర్నిచర్ ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ఈ ఆధునిక కాలానికి సరిపోయే విధంగా అత్యాధునికమైన ఫర్నిచర్‌ను తయారుచేయడంలో ఈ డిజైనర్లు రోజుకో కొత్త ఆవిష్కరణతో అదరగొడుతున్నారు. మరి ఈ సృజనాత్మకమైన, ఆసక్తికరమైన రంగం గురించి మరిన్ని వివరాలు పరిశీలిద్దామా?

అవుతారా.. ఫర్నిచర్ డిజైనర్?

సృజనాత్మకంగా ఆలోచించేవారికీ, నూతన ఆవిష్కరణలపై ఆసక్తి ఉన్నవారికీ ఇది బాగా నప్పే రంగం. వివిధ తరగతులు, వర్క్‌షాప్స్, వెబినార్స్, కన్వెన్షన్స్, ఈవెంట్లకు హాజరైతే నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉండవచ్చు.

ప్రజలు వారి రోజువారీ జీవితాల్లో ఉపయోగించే ఫర్నిచర్‌ను తయారు చేయడంలో ఫర్నిచర్ డిజైనర్లు కీలకం. ఇప్పుడు మనం ఇళ్లలో, ఆఫీసుల్లో ఎంతో సౌకర్యవంతంగా పనిచేసుకుంటున్న, ఉపయోగిస్తున్న వస్తువులన్నీ అలాంటి ఎవరో డిజైనర్లు సృష్టించినవే! దీన్ని ఇంటీరియర్ డిజైన్‌లో ఒక భాగంగా చెప్పవచ్చు. ఈ రంగంపై ఆసక్తి ఉన్నవారు తగిన కోర్సులు చేయడం, తదుపరి ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించడం ద్వారా చక్కగా కెరియర్‌లోకి ప్రవేశించవచ్చు.

ఫర్నిచర్ డిజైనర్లకు కొత్త తరహా వస్తువుల గురించి ఆలోచించడం, బొమ్మలుగా గీయడం, నమూనాలు తయారుచేయడం, వాటిని పరీక్షించడం.. ఇలా వివిధ పనులుంటాయి. రోజువారీ జీవితంలో ఆ వస్తువులను ఉపయోగించడం సౌలభ్యంగా ఉండేటట్లుగా తయారుచేయడం డిజైనర్ విధి. ఇందులో సోఫాలు, కుర్చీలు, బల్లలు, ఇతర అన్ని రకాలైన వస్తువులూ ఉంటాయి. ఇందుకోసం ఇంటర్ తర్వాత డిజైన్ కోర్సులు చేయడం ఒక మార్గం కాగా.. ప్రత్యేకంగా ఫర్నిచర్ డిజైనింగ్ కోర్సులు మన దేశంలో అందుబాటులో ఉన్నాయి.

▲ ఎక్కువగా ఇంటీరియర్ డిజైనింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉన్నవారు ఈ కెరియర్‌లోకి అధికంగా ప్రవేశిస్తున్నారు.

▲ దీనికి సంబంధించిన కోర్సుల్లో విద్యార్థులు స్థలాన్ని పొదుపుగా వాడుకోవడం, సమస్యా పరిష్కారం, కమ్యూనికేషన్ అండ్ ప్రొఫెషయన్సీ, ఏదైనా 3డీ మోడలింగ్ సాఫ్ట్‌వేర్ వంటివి ఉపయోగించడం నేర్చుకుంటారు.

▲ వీరు తమ పనుల్లో తరచూ చెక్క, లోహం, అధునాతన మెటీరియల్స్‌ను ఉపయోగిస్తారు. కాగితం మీద ఉండే స్కెచ్‌లను నమూనాగా అభివృద్ధి చేసి అవి వాడకానికి ఉపయోగకరంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తారు.

▲ వినియోగించేందుకు అనుకూలమైన, చూడటానికి అందంగా అనిపించేలా, ఎక్కువకాలం మన్నే ఫర్నిచర్‌ను తయారుచేయడం వీరి ప్రధాన లక్ష్యం.

చదువు కొనసాగుతున్న సమయం నుంచే కొత్త కొత్త డిజైన్లు తయారుచేయడం, వాటితో ఒక పోర్ట్‌ఫోలియో సిద్ధం చేసుకోవడం, దాన్ని నిరంతరం అప్‌డేట్ చేస్తూ ఉండటం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకునే వీలుంటుంది. ఇందులో డిజైన్ ప్లానింగ్ స్కిల్స్‌ను ఆవిష్కరించడంతోపాటుగా ఫర్నిచర్ బ్లూప్రింట్స్, 3డీ డిజైన్స్, ప్రోటోటైప్ నుంచి ఫైనల్ డిజైన్ వరకూ పోలుస్తూ ఫొటోలు.. వంటివన్నీ ఉండటం కలిసొస్తుంది.

ఇలా..

పెద్ద పెద్ద ఫర్నిషింగ్ కంపెనీలు ఇటువంటి పోస్టుల కోసం ఫర్నిచర్ డిజైన్, ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉన్నవారిని ఎంపిక చేసుకుంటాయి. ఇందులో అభ్యర్థులు ఇండస్ట్రియల్ డిజైన్, వుడ్ వర్కింగ్, 3డీ డిజైన్, మ్యాథమెటిక్స్, డిజైన్ ఫండమెంటల్స్, పోర్టిఫోలియో డెవలప్‌మెంట్, ఆర్ట్ హిస్టరీ, డ్రాయింగ్, బిజినెస్, కమ్యూనికేషన్.. వంటి సబ్జెక్టులు చదువుకుంటారు.

▲ సాధారణంగా ఈ కంపెనీలు అభ్యర్థుల నుంచి డిజైన్ పోర్ట్‌ఫోలియో ఆశిస్తుంటాయి. చదువు కొనసాగుతున్న సమయం నుంచే కొత్త కొత్త డిజైన్లు తయారుచేయడం, వాటితో ఒక పోర్ట్‌ఫోలియో సిద్ధం చేసుకోవడం, దాన్ని నిరంతరం అప్‌డేట్ చేస్తూ ఉండటం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకునే వీలుంటుంది. ఇందులో డిజైన్ ప్లానింగ్ స్కిల్స్‌ను ఆవిష్కరించడంతోపాటుగా ఫర్నిచర్ బ్లూప్రింట్స్, 3డీ డిజైన్స్, ప్రోటోటైప్ నుంచి ఫైనల్ డిజైన్ వరకూ పోలుస్తూ ఫొటోలు.. వంటివన్నీ ఉండటం కలిసొస్తుంది.

ఇంకా..

▲ ఎన్ఐఎఫ్‌టీ, ఎన్ఐడీ, యూసీఈఈడీ, ఎస్ఈఈడీ వంటి ప్రవేశ పరీక్షలు రాయడం ద్వారా అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో ఫర్నిచర్ డిజైన్ కోర్సుల్లో చేరవచ్చు. అనంతరం మరింత పట్టు కోసం పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరవచ్చు.

▲ ఈ కోర్సులు పూర్తి చేసిన వారు ఫర్నిచర్ డిజైనర్, క్రాఫ్ట్ డిజైనర్, ఇంటీరియర్ డిజైనర్, ఫర్నిచర్ కన్జర్వేటర్, ప్రొడక్ట్ రిసెర్చర్, ఇన్నోవేటర్ వంటి ఉద్యోగాల్లో చేరవచ్చు.

▲ ఎన్ఐడీ అహ్మదాబాద్, ఎంఐటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్.. వంటి ప్రముఖ సంస్థలు అన్నింటిలోనూ ఈ కోర్సులు చేసే వీలుంది.

▲ ఈ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు ప్రముఖ ఫర్నిచర్ సంస్థలైన గోద్రేజ్, ఐకియా, నీల్‌కమల్, స్టైల్ స్పా, ఫ్లోరెన్స్ వంటి అనేక కంపెనీలు ఉద్యోగాలను ఆఫర్ చేస్తున్నాయి.

▲ సృజనాత్మకంగా ఆలోచించేవారికీ, నూతన ఆవిష్కరణలు చేయడంలో ఆసక్తి ఉన్నవారికీ ఇది బాగా నప్పే రంగం.

▲ వివిధ తరగతులు, వర్క్‌షాప్స్, వెబినార్స్, కన్వెన్షన్స్, ఈవెంట్లకు హాజరుకావడం ద్వారా నిరంతరం అప్‌డేటెడ్‌గా ఉండవచ్చు.

▲ దీనిపై ప్రాథమిక అవగాహన కోసం ఆన్‌లైన్‌లో వివిధ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో బేసిక్ ఎలిమెంట్స్ ఆఫ్ డిజైన్, డిజిటల్ డిజైన్, ఇంట్రడక్షన్ టు డిజైన్ థింకింగ్ వంటి కోర్సులు ఉన్నాయి.

నోటిఫికేషన్స్

వాక్‌ఇన్స్

కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

న్యూఢిల్లీ ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్- ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
● కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్/ జూనియర్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్: 128 పోస్టులు
స్టేషన్స్: కొచ్చిన్, కాలికట్, కన్నూర్.
అర్హతలు: 10+2, డిప్లొమా, డిగ్రీ. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఇంగ్లిష్/ హిందీ భాషా జ్ఞానం ఉండాలి.
జీతం: కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌కు రూ.23,640, జూనియర్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌కు రూ.20,130.
వయసు: 28 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
ఇంటర్వ్యూ తేదీలు: 18, 20, 22-12-2023.
ప్రదేశం: శ్రీ జగన్నాథ్ అడిటోరియం, వెంగూర్ దుర్గాదేవి గుడి దగ్గర, అంగమలై, ఎర్నాకుళం, కేరళ.
వెబ్‌సైట్: https://www.aiasl.in/

ఏఏఐ కార్గో లాజిస్టిక్స్‌లో మేనేజర్లు

న్యూఢిల్లీలోని ఏఏఐ కార్గో లాజిస్టిక్స్ అండ్ అలైడ్ సర్వీసెస్ కంపెనీ లిమిటెడ్... దేశవ్యాప్తంగా ఏఏఐసీఎల్ఏఎస్ కేంద్రాల్లో మూడేళ్ల కాలవ్యవధికి ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. మేనేజర్(ఫైనాన్స్): 04
2. ఆఫీస్ అసిస్టెంట్: 04
3. మేనేజర్ (ఏవీఎస్ఈసీ ట్రైనింగ్ అండ్ ఆడిట్)/ సీనియర్ గ్రేడ్ అండ్ మేనేజర్ జూనియర్ గ్రేడ్ (ఏవీఎస్ఈసీ ట్రైనింగ్ అండ్ ఆడిట్): 08
4. సీనియర్ అసిస్టెంట్ (హెచ్ఆర్): 04
మొత్తం ఖాళీలు: 20
అర్హత: డిగ్రీ, సీఏ/ సీఎంఏ/ ఎంబీఏతో పాటు పని అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు: 12, 14, 15, 19-12-2023.
వెబ్‌సైట్: https://www.aaiclas.aero/career

ఉద్యోగాలు

ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ చిత్తూరులో ..

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శ్రీసిటీ (ఐఐఐటీఎస్)- ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. అసిస్టెంట్ ప్రొఫెసర్: 08
2. అసోసియేట్ ప్రొఫెసర్: 06
3. ప్రొఫెసర్: 04
మొత్తం ఖాళీలు: 18.
విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్.
అర్హత: సంబంధిత విభాగంలో పీజీ, పీహెచ్‌డీ, ఎంఫిల్‌తోపాటు పని అనుభవం ఉండాలి.
ఎంపిక: విద్యార్హతలు, పని అనుభవం, సెమినార్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 11-12-2024.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05-01-2024.
వెబ్‌సైట్: https://www.iiits.ac.in/careersiiits/faculty/

సెక్యూరిటీ పేపర్ మిల్‌లో మెడికల్ ఆఫీసర్లు

మధ్యప్రదేశ్ రాష్ట్రం నర్మదపురంలోని సెక్యూరిటీ పేపర్ మిల్- ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. మెడికల్ ఆఫీసర్ (ఎంబీబీఎస్): 2
2. కన్సల్టెంట్ (ఆయుర్వేదిక్): 1
3. కన్సల్టెంట్ (హోమియో): 1
4. మెడికల్ ఆఫీసర్(ఆర్థోపెడిక్/ గైనకాలజిస్ట్/ పీడియాట్రీషియన్): 1
మొత్తం పోస్టులు: 05
అర్హత: ఎంబీబీఎస్/ ఎండీ/ ఎంఎస్/ బీఏఎంఎస్‌తో పాటు పని అనుభవం తప్పనిసరి.
వయసు: 63 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను చీఫ్ జనరల్ మేనేజర్, సెక్యూరిటీ పేపర్ మిల్, నర్మదపురం (మధ్యప్రదేశ్) చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 06-01-2024
వెబ్‌సైట్: https://spmnarmadapuram.spmcil.com/en/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫైనాన్షియల్ అనలిస్ట్

సంస్థ: జీన్ లిథోస్ అండ్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.9,000
దరఖాస్తు గడువు: 20, డిసెంబరు
అర్హతలు: ఫైనాన్షియల్ ఎనాలిసిస్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/4c64e8

లీడ్ జనరేషన్

సంస్థ: హెక్స్ వైర్‌లెస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
☛ internshala.com/i/abd8c8

అంగద్ ట్రేడింగ్ కంపెనీ

1. మీడియా అండ్ పీఆర్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: మీడియా అండ్ పీఆర్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/d6f719

2. బిజినెస్ డెవలప్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్) నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/04438e

శ్రీజెనెసిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్

1. సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/b4d795

2. డిజిటల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.4,500
దరఖాస్తు గడువు: 22, డిసెంబరు
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/5568a7

మెడికల్ కోడింగ్ నేర్చుకోవాలని..

ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తిచేశాను. ఇప్పుడు మెడికల్ కోడింగ్ నేర్చుకుందామని అనుకుంటున్నాను. ఈ రెండు కోర్సులతో ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి?
- హరిచందన

■ సాధారణంగా మెడికల్ కోడింగ్ రంగంలో ప్రవేశించాలంటే, డిగ్రీలో లైఫ్ సైన్సెస్/ హెల్త్‌కేర్ సబ్జెక్టులు చదివి ఉండి, వివిధ వ్యాధులూ, వాటి చికిత్సల గురించీ, మానవ శరీరపు పనితీరు గురించీ ప్రాథమిక అవగాహన ఉండాలి. మీరు డిగ్రీలో చదివిన లైఫ్ సైన్సెస్ సబ్జెక్టుతోపాటు మెడికల్ కోడింగ్ శిక్షణతో మెడికల్ కోడింగ్ రంగంలో ప్రవేశించడానికి అర్హత లభిస్తుంది. కొన్ని సందర్భాల్లో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ అదనపు అర్హత అవుతుంది. మరికొన్ని సందర్భాల్లో ఈ అదనపు విద్యార్హత ఉద్యోగం పొందడంలో ప్రతిబంధకం కూడా అవ్వొచ్చు.

మెడికల్ కోడింగ్ కోర్సులో వైద్య రికార్డులను జాగ్రత్తగా చదివి సరైన కోడ్స్ ఇవ్వడం, వివిధ వ్యాధుల చికిత్సా విధానాలు, మానవ శరీరం పనితీరు, డేటాను సరిగా విశ్లేషించి కావాల్సిన సమాచారాన్ని అందించడం ఉంటాయి. ఫండమెంటల్స్ ఆఫ్ మెడికల్ టెర్మినాలజీ, అనాటమీ స్ట్రక్చర్, కాంప్రహెన్సివ్ మెడికల్ టెర్మినాలజీ, మెడికల్ ఎథిక్స్, కోడింగ్ మాన్యువల్స్‌పై పూర్తి అవగాహన కల్పిస్తారు. ఈ శిక్షణ పూర్తయ్యాక మెడికల్ కోడర్‌గా, మెడికల్ రికార్డ్స్ టెక్నీషియన్‌గా, మెడికల్ రికార్డ్స్ కోఆర్డినేటర్‌గా, కోడింగ్ స్పెషలిస్ట్‌గా, కోడింగ్ ఎడ్యుకేటర్‌గా, కోడింగ్ ఆడిటర్‌గా ఉద్యోగావకాశాలు ఉంటాయి. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చదివినవారికి డ్రగ్ అండ్ ఫార్మాస్యూటికల్ రిసెర్చ్ సంస్థలు, బయోటెక్ కంపెనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు, బయో ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు, వ్యవసాయ రంగం, క్లినికల్ రీసెర్చ్ సంస్థలు, ఎన్విరాన్మెంటల్ కంట్రోల్ సంస్థలు, బోధన - పరిశోధనా రంగాల్లో ఉద్యోగాలుంటాయి. మీరు ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, మెడికల్ కోడింగ్‌లను రెండింటినీ కలిపి కానీ, విడివిడిగా ఉపయోగించుకొని కానీ ఉద్యోగ ప్రయత్నాలు చేయవచ్చు.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఐటీఐతో మంచి అవకాశం!

ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ), హైదరాబాద్ 54 టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అభ్యర్థులను రాతపరీక్ష, స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్‌ల ద్వారా ఎంపిక చేస్తారు. ఐటీఐ అర్హతతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనుకునేవాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ఎన్ఆర్ఎస్సీలో టెక్నీషియన్‌లు

టెక్నీషియన్-బి (ఎలక్ట్రానిక్ మెకానిక్)- 33, ఎలక్ట్రికల్- 08, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్-09, ఫొటోగ్రఫీ-02, డెస్క్‌టాప్ పబ్లిషింగ్ ఆపరేటర్-02 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 54 పోస్టుల్లో.. అన్‌రిజర్వుడ్‌కు 27, ఓబీసీలకు 14, ఎస్సీలకు 06, ఎస్టీలకు 02, ఈడబ్ల్యూఎస్‌లకు 05 కేటాయించారు.

అభ్యర్థులు ఎస్ఎస్సీ, సంబంధిత విభాగంలో ఐటీఐ పాసై ఉండాలి. వయసు 31.12.2023 నాటికి 18-35 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్ల సడలింపు ఉంటుంది. ఎక్స్-సర్వీస్‌మెన్, పీడబ్ల్యూబీడీఎస్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ఠ వయసులో మినహాయింపు ఉంటుంది.

దరఖాస్తు రుసుము రూ.500 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. రాత పరీక్షకు హాజరైన ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూబీడీ, మహిళలు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.400 తిరిగి చెల్లిస్తారు. దరఖాస్తు రుసుము కింద రూ.100 మినహాయిస్తారు.

ఏ పరీక్షలో ఏముంటాయి?

టెక్నీషియన్-బి పోస్టులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
● రాత పరీక్షలో 80 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నకు 1 మార్కు చొప్పున కేటాయించారు. ప్రతి తప్పు సమాధానానికీ 0.33 మార్కు తగ్గిస్తారు.
● స్కిల్ టెస్ట్ 100 మార్కులకు ఉంటుంది. ఇది అర్హత పరీక్ష మాత్రమే. రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.
● జనరల్ అభ్యర్థులు.. రాత పరీక్షలో 32 మార్కులు, స్కిల్ టెస్ట్‌లో 50 మార్కులు, ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థులు.. రాత పరీక్షలో 24, స్కిల్ టెస్ట్‌లో 40 మార్కులు సాధించాలి.
● రాత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా.. 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను హైదరాబాద్‌లో జరిగే స్కిల్ టెస్ట్‌కు ఎంపికచేస్తారు.

పరీక్ష కేంద్రాలు: కంప్యూటర్ ఆధారిత పరీక్షను ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి; తెలంగాణలోని హైదరాబాద్, కరీంనగర్‌లలో నిర్వహిస్తారు.

ఎంపికైన అభ్యర్థులను ఎన్ఆర్ఎస్సీ - ఎర్త్‌స్టేషన్ (షాద్‌నగర్/ బాలానగర్), నాగ్‌పుర్, న్యూదిల్లీ, కోల్‌కతా, జోధ్‌పుర్, బెంగళూరు ల్లోని రీజినల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్లలో నియమిస్తారు.

గమనించాల్సినవి

● 31.12.2023 నాటికి సంబంధిత విద్యార్హతలు ఉన్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారు దరఖాస్తుకు అనర్హులు.
● స్కిల్ టెస్ట్ సమాచారాన్ని అభ్యర్థి ఈమెయిల్ ఐడీకి తెలియజేస్తారు. వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతారు.
● స్కిల్ టెస్ట్ సమయంలో ఒరిజినల్ డాక్యుమెంట్లను పరిశీలిస్తారు.
● హైదరాబాద్‌లో జరిగే స్కిల్ టెస్ట్‌కు హాజరయ్యే ఇతర ప్రాంతాల అభ్యర్థులకు రైల్/బస్ ఛార్జీలను చెల్లిస్తారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ చెల్లించరు.
దరఖాస్తుకు చివరి తేదీ: 31.12.2023
వెబ్‌సైట్: www.nrsc.gov.in